

# నవభూమి తెలంగాణ అనుబంధం

26 సెప్టెంబర్,2024 గురువారం పేజీలు:9

www.epaper.navabhoomi.in


స్పెషల్

# 35 వేల ఉద్యోగాలు



- ❑ ఉపాధి లేక యువత చెడు వ్యసనాల బాట
- ❑ విద్యార్థుల నైపుణ్య శిక్షణ ప్రభుత్వం బాధ్యత
- ❑ వచ్చే ఏడాది నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్‌లో ఇంటర్న్‌షిప్
- ❑ కనీస ప్రమాణాల్లేని కాలేజీలకు సీఎం హెచ్చరిక
- ❑ 38 కాలేజీల్లో బీఎఫ్‌ఎస్‌ఐ స్కిల్ ప్రోగ్రాం ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 25, నవభూమి ప్రతినిధి-** ప్రపంచానికి నైపుణ్యమున్న యువతను అందించాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ ను ఎడ్యుకేషన్ హబ్ గా మార్చటంతో పాటు... నైపుణ్యాల అభివృద్ధి చిరునామాగా తీర్చిదిద్దుతామని అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడే సాంకేతిక నైపుణ్యాలు నేర్పించే గమ్యస్థానంగా హైదరాబాద్ ను విశ్వ వేదికపై నిలబెట్టేందుకు అందరి సహకారం కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. తెలంగాణలో గత పదేండ్లలో నిరుద్యోగం పెరిగిందని, గత పదేండ్లలో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించలేదని అన్నారు. టీఎస్పీఎస్సీ వెబ్ సైట్లోనే 30 లక్షల మంది నమోదు చేసుకున్నారని, రాష్ట్రంలో దాదాపు 50 లక్షల మంది నిరుద్యోగులు వీధిన పడే పరిస్థితి వచ్చిందన్నారు. అందుకే రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్య తీవ్రతను ప్రజా ప్రభుత్వం గుర్తించిందని, తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చామన్నారు. డీఎస్సీ, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, తదితర ఉద్యోగాలన్నీ కలిపి మరో 35 వేల ఖాళీల భర్తీ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతుందని చెప్పారు. రాబోయే రెండు మూడు నెలల్లో మరో 35 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని చెప్పారు. బుధవారం ఉదయం మాసబ్? ట్యాంక్? జేఎన్టీయూ ఆడిటోరియంలో రాష్ట్రంలోని 38 కాలేజీల్లో బీఎఫ్ఎస్ఐ నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి, బీఎఫ్ఎస్ఐ కన్సార్టియం ప్రతినిధులు మమతా మాదిరెడ్డి, రమేష్ ఖాజా, ఎక్విప్ సంస్థ ప్రతినిధులు హేమంత్ గుప్తా, జి.సాయికిరణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న యువతను తయారు చేసి.. ఉపాధికి భద్రత కల్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే బీఎఫ్ఎస్ఐ ప్రతినిధులతో చర్చలు జరిపామని, వారు ఇచ్చిన ప్రతిపాదనలతో ఈవినూత్న కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు డిగ్రీలో చేరిన పది వేల మంది డిగ్రీ విద్యార్థులు తమ పట్టా పొందే నాటికి నైపుణ్యాన్ని నేర్చుకునేలా ఈ ప్రోగ్రాం రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఈ శిక్షణ పొందిన విద్యార్థులకు బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీస్, ఇన్సూరెన్స్ రంగంలో ఉద్యోగాలకు ఢోకా ఉండదని అన్నారు. అవసరమైన నిధులను ఇచ్చేందుకు ముందుకు వచ్చిన ఎక్విప్ సంస్థను, ఈ కోర్సు సిలబస్ను రూపొందించిన బీఆర్ఎస్ఎఫ్ ప్రతినిధులను ముఖ్యమంత్రి అభినందించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రతిభ ఉన్నా, నైపుణ్యం లేకపోతే యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కవని అభిప్రాయ పడ్డారు. తెలంగాణలో ఏటా మూడు లక్షల మంది విద్యార్థులు డిగ్రీ పట్టాలు పొంది కాలేజీల నుంచి బయటకు వస్తున్నారని, కానీ ఇండస్ట్రీ అవసరాలకు సంబంధించిన నైపుణ్యం లేకపోవడంతో ఉద్యోగాలు పొందలేకపోతున్నారని అన్నారు. అటు పరిశ్రమలకు తమ సాంకేతిక నైపుణ్యమున్న ఉద్యోగుల కొరతను ఎదుర్కుంటున్నాయని అన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని అన్నారు. అందులో భాగంగానే యువతకు నైపుణ్య శిక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. డిగ్రీలు, ఇంజనీరింగ్ విద్యార్థులకు వచ్చే ఏడాది నుంచి ఇంటర్న్షిప్ కూడా ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ కూడా సమకూరుతుందని అన్నారు. డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగాల్లో ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా వినూత్న కోర్సుకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. నాలెడ్జ్, కమ్యూనికేషన్ ఉంటేనే మంచి ఉద్యోగాలు వస్తాయని, చదివిన డిగ్రీకి, మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌కు గ్యాప్ ఉంటోందని సీఎం అన్నారు. బీఎఫ్ఎస్ఐకు అవసరమైన స్కిల్స్ నేర్పేందుకు ఈ కోర్సు ప్రారంభిస్తున్నామని చెప్పారు. పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలు అందించే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గత పదేండ్లలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేనందుకు రాష్ట్రంలో కొంత మంది యువత గంజాయి, డ్రగ్స్ లాంటి వ్యసనాలకు బానిసయ్యారని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల పట్టుబడిన డ్రగ్ పెడలర్స్‌లో ఇంజనీరింగ్ స్టూడెంట్స్ ఉండటం ఆందోళన కలిగించిందని అన్నారు. డ్రగ్స్, గంజాయి నియంత్రిం చాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. వ్యసనాల నుంచి యువతను బయట పడేయాలంటే ఉపాధి కల్పించాల్సిన అవశ్యముందన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు జాబ్ స్కిల్స్ నేర్చుకోవడం లేదని, కొన్ని కళాశాలల్లో అధ్యాపకులు, వసతులు, కనీస ప్రమాణాలు ఉండటం లేదని సీఎం అన్నారు. కళాశాలలు ఇలాగే కొనసాగితే గుర్తింపు రద్దు చేసేందుకు వెనుకాడమని హెచ్చరించారు. టాటా టెక్నాలజీస్ సహకారంతో ఐటీఐలను అప్ గ్రేడ్ చేసి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నామని, ఇప్పటికే మల్లేపల్లి ఐటీఐలో పైలెట్ ప్రాజెక్టు అమలు చేసినట్లు చెప్పారు. దీంతో ఐటీఐ చదివిన ప్రతి విద్యార్థికి ఉద్యోగం లభిస్తుందని అన్నారు. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలోని అన్నిఐటీఐలను ఏటీసీలుగా మారుస్తామని అన్నారు. ఇటీవలే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రభుత్వం నెలకొల్పిందని, మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాను బోర్డు ఛైర్మన్గా నియమించిన విషయాన్ని గుర్తు చేశారు. దీంతో ఏటా వేలాది మంది యువతకు వివిధ రంగాల్లో జాబ్ గ్యారంటీ కోర్సులు నిర్వహిస్తామని చెప్పారు. పాలిటెక్నిక్ కాలేజీలను అప్ గ్రేడ్ చేస్తామని అన్నారు త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ,స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేసి, తెలంగాణను దేశానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దు తామన్నారు. ఔత్సాహిక క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని వివరించారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో చదివిన వారు ప్రపంచంలోనే పెద్ద సంస్థలకు సీఈవోలుగా ఉన్నారని, అలాంటి వారి సహకారం తీసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళతామని సీఎం చెప్పారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎక్విప్? సంస్థ రూ. 2.5 కోట్ల చెక్కును ముఖ్యమంత్రికి అందించింది. విద్యార్థుల డేటాతో రూపొందించిన ఎక్విప్ స్కిల్ పోర్టల్‌ను ముఖ్యమంత్రి ఈ వేదికపై ఆవిష్కరించారు.

## అంజయ్య నగర్

# పార్కు స్థలం కబ్జా

- ❑ వంద కోట్ల విలువైన స్థలంలో భవనాల నిర్మాణం
- ❑ ఆక్రమణదారులకు అమ్ముడుపోయిన అధికారులు
- ❑ అక్రమ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో అనుమతులు





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 25:** అత్యంత ఖరీదైన గచ్చిబౌలి ప్రాంతంలోని అంజయ్య నగర్‌లో వంద కోట్లకు పైగా విలువైన 1.20 ఎకరాల పార్కు స్థలంపై కబ్జాదారుల కన్నుపడింది. పార్కు స్థలాన్ని కాజేయడానికి స్కెచ్ వేసిన ఆక్రమణదారులు దాదాపు 15 సంవత్సరాల నుండి విడుతలవారీగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. తప్పుడు రిజిస్ట్రేషన్ పత్రాలతో జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులకు లక్షలాది రూపాయల ముడుపులు ముట్టజెప్పి భవన నిర్మాణ అనుమతులు తీసుకున్నారు. అటు రెవెన్యూ ఇటు జిహెచ్ఎంసి అధికారులను మచ్చిక చేసుకుని ఏకంగా హాస్టల్ భవనాల నిర్మాణం చేపట్టారు. “జనం కోసం” అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి బుధవారం శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేయడంతో ఈ కబ్జా వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, గచ్చిబౌలి సర్వే నెంబర్లు 134, 135, 136 లలో గల ప్రభుత్వ భూమిలో మూడు దశాబ్దాల క్రితం అప్పటి ప్రభుత్వం లేఔట్ చేసింది. 120 గజాల చొప్పున కేటాయించిన ప్లాట్లలో ఇండ్లు కట్టి 4వ తరగతి ఉద్యోగులకు కేటాయించింది. సర్వే నెంబర్లు 134, 136 లోని ఒక ఎకరం 20 గుంటల స్థలాన్ని లేఔట్ లో పార్కు కోసం కేటాయించారు. ఈ పార్కు స్థలాన్ని కబ్జా చేయడానికి ఇతర సర్వే నెంబర్లతో దొంగ రిజిస్ట్రేషన్లు చేయించుకుని 2007 సంవత్సరం నుండి ఆక్రమించుకుంటూ వస్తున్నారు. 2007 ఆగస్టు 23న కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఈ ఆక్రమణపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్, శేరిలింగంపల్లి తహశిల్దార్‌లకు స్థానికుల సంతకాలతో కూడిన వినతి పత్రాలను పలుమార్లు అందజేశారు. విద్యుత్ కనెక్షన్ ఇవ్వవద్దని ఎలక్ట్రికల్ అధికారులకు కూడా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కబ్జాదారులకు అమ్ముడుపోయిన రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్టు వదిలేశారు. కబ్జాదారులు తప్పుడు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో ఇటీవల శేరిలింగంపల్లి సర్కిల్-20 టౌన్ ప్లానింగ్ విభాగంలో భవన నిర్మాణ అనుమతులు కూడా తీసుకున్నారు.

ఈ పార్కు స్థలంలో భవనాలు నిర్మించి హాస్టళ్లకు అద్దెకు ఇవ్వడానికి శరవేగంగా కట్టడాలు కొనసాగుతున్నాయి. 2007 నుండి పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన కసిరెడ్డి భాస్కర్ రెడ్డి మరోసారి బుధవారం శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ కు వినతిపత్రం ఇచ్చారు.

వెంటనే భవన నిర్మాణ అనుమతులను రద్దుచేసి, కట్టడాలను కూల్చివేసి, పార్కును అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

## ఆ స్థలం ముమ్మాటికీ గ్రామానిదే

3



# ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాలుక చీరేస్తాం: మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి



**వికారాబాద్ సెప్టెంబర్ 25 నవభూమి జిల్లా ప్రతినిధి–** వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి లేదంటే నాలుక పిలుస్తామని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బుధవారం ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్పల్లి వికారాబాద్ కాంగ్రెస్ నాయకులు, జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి పై దాడి చేయించావు, వికారాబాద్ శాసనసభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ . అనుచిత వ్యాకలు మాట్లాడడం సరి అయింది కాదని గౌరవమైన పదవిలో ఉన్న నాయకుని మర్యాద లేకుండా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ వికారాబాద్ లో తిరగనివ్వమని .హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అడగ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ రామచంద్ర రెడ్డి , అనంత్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, పి మల్లేశం,రవీందర్, తదిరులు పాల్గొన్నారు.

# మాజీ వీఆర్వో పంతుల మాణిక్యం కన్నుమూత



**పాపన్నపేట సెప్టెంబర్25 నవభూమి:** మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని కొడుపాక గ్రామానికి చెందిన పంతుల మాణిక్యం (మాజీ విఆర్ఓ) బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామంలో సుపరిచితుడుగా ఉన్న పంతుల మాణిక్యం ఉన్నట్టుండి చనిపోవడం గ్రామ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన మృతికి గ్రామస్తులు, స్నేహితులు నాయకులు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. అంత్యక్రియలు గురువారం మధ్యాహ్నం స్వగ్రామంలో నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

# రైతాంగానికి సాగునీరు కోసం పనులు ప్రారంభం




**చొప్పదండి, సెప్టెంబర్ 25 (నవభూమి):** చొప్పదండి నియోజకవర్గంలోని వరదకాలువ, ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ మధ్యన గల నాన్ కమాండ్ ఏరియాకు వరదకాలువకు తూములు ఏర్పాటు చేసే పనులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం ప్రారంభిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దీని ద్వారా నియోజకవర్గం రైతులకు సాగునీరు అందుతుందని అన్నారు. చొప్పదండి మండలం గుమ్లపూర్ లో జరిగే పనుల ప్రారంభోత్సవానికి ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజీవ్ గాంధీ గారి విగ్రహం పట్ల ఉన్న

# శ్రద్ధ ప్రజల రక్షణ పట్ల లేకపోవడం బాధాకరం

■ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్






**వికారాబాద్ సెప్టెంబర్ 25 నవభూమి జిల్లా ప్రతినిధి–** బి ఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ మోమిన్ పేట్ మండల కేంద్రంలో ఇటీవల కుక్క కాటుకు గురైన బాలుడు మోయిన్ ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసి మరియు వైద్య సహాయం చేస్తానని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మోమిన్ పెటమండల ఎంపీడీవో కి కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించవలసిందిగా అదేవిధంగా 25 వేల రూపాయలు ఎక్స్ క్రిషియా ప్రకటించాల్సిందిగా అదేవిధంగా ఆ కుక్క కాటుకు గురైన వ్యక్తులకు క్షమాపణ పత్రం ఇవ్వాల్సిందిగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ ఈ జిలా వాసిగా చెపుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహం మీద పెట్టిన దృష్టిలో 50% దృష్టి ప్రజల రక్షణ కొరకై పెడితే చాలా బాగుంటుందని చెప్పడం జరిగింది అదేవిధంగా జిల్లా ఎస్పీ కి అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు తమ రక్షణను కోల్పోతున్నందుకు వైలేషన్ ఆఫ్ ఆర్టికల్ 21 కింద ప్రభుత్వ పెద్దల మీద మరియు అధికారుల మీద నోటీసులు జారీ చేయాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా తాను ఎంతోమంది కుక్కకాటు గురైన వాళ్లను పరామర్శించి మరియు అనేక మారులు నిరసన కార్యక్రమాలు వినతి పత్రాలు ఇస్తున్న ప్రభుత్వం అధికారులు పట్టించుకోకపోవడం చాలా దురదృష్టకరం బాధాకరమని చెప్పుకొస్తూ ఈ విషయాన్ని తీవ్రంగా ఖండించడం జరిగింది. మోమిన్ పెట్ మండలంలో ఒక్కొక్క గ్రామంలో లోపల మినిమం 500 కుక్కలకు పైగానే ఉన్నాయని వాటి పట్ల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని అదే విధంగా నియోజకవర్గంలో జిల్లాల లోపల ప్రతి గ్రామంలోపల 500 కుక్కల పైననే ఉన్నట్లు చెప్పడం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చంద్రకాంత్

బిఆర్ఎస్పి నాయకులు

ఎం.కే సాగర్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు అబ్దుల్ సమద్ సర్ఫరాజ్ మల్లేష్ గౌడ్ గ ఎల్లారెడ్డి చందు గౌడ్ ప్రవీణ్ సల్మాన్ రఫీ వెంకట్ గౌడ్ ఎజాజ్ తిరుపతి రెడ్డి భాగ్యరాజు గారు మహేష్ సురేష్ రాజపత్రి రెడ్డి వెంకట్ గౌడ్ మధుసూదన్ ప్రశాంత్ యాదయ్య అనంతరం గారు తదితరులు పాల్గొనడం జరిగింది

## పారిశ్రామికవాడలో వాహనాల రద్దీ నివారణకు

# జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ప్రత్యేక చొరవ





**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** ఇస్నాపూర్, పఠాన్ చెర్వు బిరంగూడ చౌరస్తాల వద్ద ట్రాఫిక్ రద్దీని డ్రోన్ వ్యూ ద్వారా ఎస్పీ ప్రత్యేకంగా పర్యవేక్షించారు . బుధవారం ఉదయం సాయంత్రం స్కూల్, కళాశాలల బస్సులు ఉద్యోగస్తుల ప్రయాణాలతో పాటు పరిశ్రమల భారీ వాహనాలు గూడ్స్ వెహికల్స్ ఒక్కసారిగా రావడంతో ప్రజలు ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను అధిగమించడానికి ఉదయం, సాయంత్రం స్కూల్, కళాశాలల బస్సులు వచ్చే సమయంలో పరిశ్రమల వాహనాలను రాకుండా చూడటం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగానే %ూూజ% ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణకై ట్రాఫిక్ మార్షల్స్ పేరుతో ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేసి ట్రాఫిక్ రద్దీని నియంత్రించడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ రద్దీగా ఉన్న ప్రదేశాలలో స్పెషల్ ట్రాఫిక్ వాహనాలతో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ గారి వెంబడి పఠాన్ చెర్వు డీఎస్పీ రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ సత్యనారాయణ ఇన్స్పెక్టర్ లాలు నాయక్, ప్రవీణ్ రెడ్డి, స్వామి గౌడ్ తదితరులు ఉన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలి

■ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి–** ఈ నెల 28.09.2024 తేదీన జిల్లా కోర్ట్ లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉన్నదని కావున జాతీయ లోక్ అదాలత్ లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసుల పై న్యాయ స్థానాల చుట్టూ తిరగకుండా కేసుల పరిష్కారం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు. అలాగే జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడే అవకాశం ఉన్న కేసులను లిస్ట్ అవుట్ చేసుకోవాలని, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాల వారిని పిలిపించి చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పుడూ కలిసి మెలిసి ఉంటారు కాబట్టి రాజీ మార్గమే రాజ మార్గమని వారికి అర్థమయ్యే విధంగా తెలపాలని జిల్లా సిబ్బందికి సూచించారు. అలా లిస్ట్ అవుట్ చేసిన కేసులలో అన్ని కేసులు రాజీ పడేటట్లు ప్రతి కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్స్ మరియు కోర్ట్ కానిస్టేబుళ్లు మరియు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. అలాగే న్యాయశాఖ అధికారులతో సమన్వయం ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ లో సాధ్యమైనంత వరకు ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ కుదిరేలా చూడాలని అన్నారు. కోర్టు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి రాజీ కాదగ్గ కేసులలో రాజీ శాతం పెంచాలని సూచించారు. కోర్ట్ ఆవరణలో ఈ నెల 28.09.2024 నాడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహింపబడుతుందని అన్నారు.కావున ఈ అవకాశాన్ని రాజీ కాదగ్గ కేసులు ఉన్నవారు సద్వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు..

# ఆ స్థలం ముమ్మాటికీ గ్రామానిదే

- పోలీసుల ముందస్తు అరెస్టులను నిరసిస్తూ బయ్యారంలో రాస్తారోక
- అఖిలపక్ష నాయకుల ముందస్తు అక్రమ అరెస్ట్ లను తీవ్రంగా ఖండిస్తున్నాం
- అరెస్టు చేసిన నాయకులను బేషరుతుగా విడుదల చేయాలి
- కబ్జాదారులకు మద్దతుగా పోలీసుల కవాతులు చేయడం సరైంది కాదు
- అఖిలపక్షం తలపెట్టిన ర్యాలీని భగ్నం చేయడం దుర్మార్గం
- గ్రామ అభివృద్ధి స్థల వ్యవహారంలో ప్రభుత్వం అధికారులు ప్రజల పక్షాన ఉండాలి

**శెట్టి.థామస్ / నవ భూమి సెప్టెంబర్ 25 బయ్యారం-** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల అఖిలపక్ష పార్టీ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ ఆయా పార్టీ నాయకులు మహబూబాబాద్ ఇల్లందు ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. అనంతరం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముల్కూరి వీరారెడ్డి, ప్రజాపంథా మాస్ లైన్ నాయకులు ఉమ్మగాని సత్యం, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మురళి నాయక్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కొత్త వినయ్ బాబు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి స్థలమైన సీఎంసి స్థలాన్ని కొందరు స్వార్ధపరులు ఏజెన్సీ చట్టాలను ఉపయోగించుకొని కబ్జా చేయాలని చూస్తున్న క్రమంలో సీఎంసీ స్థలం మండలానికి దక్కాలని శాంతియుతంగా నిరసన చెయ్యాలని అఖిలపక్ష పార్టీలు ఈరోజు పిలుపునిచారని, అందులో భాగమే నిఘువర్గాల సమాచారం మేరకు అఖిలపక్షం తలపెట్టిన ర్యాలీని భగ్నం చేయడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తం బయ్యారాన్ని చుట్టేసి ఉదయం నుండే అఖిలపక్షం నాయకులను ముందస్తుగా అరెస్టులు చేసి గార్ల, డోర్నకల్, మహబూబాబాద్ తదితర పోలీస్ స్టేషన్ కు తరలించడం సరైంది కాదని, ప్రజాస్వామ్యంలో అన్యాయం జరిగినప్పుడు రోడ్డెక్కి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని అంతమాత్రాన అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమని, అంతే కాకుండా గ్రామాభివృద్ధి స్థలాన్ని కాజేసే ద్రోహులాలకు మద్దతుగా బయ్యారంలో పోలీసు కవాతుల చేయడం, ఎన్నడూ లేని విధంగా జిల్లా నుండి వందల సంఖ్యలో పోలీసులు బయ్యారం మొత్తాన్ని చుట్టుముట్టి ముఖ్య నాయకులను అరెస్టు చేయడం, మండల ప్రజలను భయాందోళన గురి చేసే విధంగా పోలీసులు వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు. అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. అంతే కాదు గ్రామ అభివృద్ధి స్థల వ్యవహారంలో ప్రభుత్వం మరియు అధికారులు ప్రజల పక్షాన ఉండాలి కానీ భూకబ్జా కోరల పక్షాన ఉండరాదని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు, మేధావులు, విద్యావంతులు, ప్రజా నాయకులు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.













# కబడ్డి పోటీల్లో చొప్పదండి మండలం విజయం



**చొప్పదండి,సెప్టెంబర్25(నవభూమి):** హుజురాబాద్ లో ఈనెల 23 ,24వ తేదీలలో జరిగిన ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో చొప్పదండి మండల జట్టు చక్కటి ప్రతిభ కనబరిచి విజయం సాధించిందని మండల ఎస్ జి ఎఫ్ కార్యదర్శి, జడ్.పి.హెచ్.ఎస్ బాలుర ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ తెలిపారు.అండర్ 14 సం. బాలుర విభాగంలో ప్రథమ స్థానం ( గోల్డ్ మెడల్), అండర్ 17సం. బాలుర విభాగంలో ద్వితీయ స్థానం (సిల్వర్ మెడల్) సాధించారని పేర్కొన్నారు. మండల క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ ,ద్వితీయ స్థానాలు సాధించి మండలానికి పేరు తేవడం పట్ల మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్, జడ్ పి హెచ్ ఎస్ (బాలురు) ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. మండల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కొమురోజు కృష్ణ ను కోచ్ లు గా వ్యవహరించిన బి. రాజ్ కుమార్, ఈ .స్నేహలత, ఎం.విక్రమ్, యు. భవాని, ఏ. మౌనిక లను ప్రత్యేకంగా అభినందించారు.

# సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలి

**చొప్పదండి,సెప్టెంబర్ 25 (నవభూమి):** సంక్షేమ హాస్టల్ లు సమస్యల నిలయంగా మారాయని, సమస్యలు పరిష్కరించాలని హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ డిమాండ్ చేశారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. అధిక వర్షాలు కురుస్తున్నందున జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలలో విష జ్వరాలు, సీజనల్ వ్యాదులు సోకకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మురుగు నీటి కారణంగా దోమలు కుట్టడం వలన డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా లాంటి వ్యాధులను అరికట్టడంలో ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలన్నారు. వసతి గృహాలలో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి విద్యార్ధులకు సరైన వైద్యం అందించాలని పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని రమేష్ విజ్ఞప్తి చేశారు.

# బీజేపీ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

**మెదక్ ప్రతినిధి నవభూమి-** జన సంఘ్ వ్యవస్థాపకులు దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అన్నారు. బుధవారం మెదక్ జిల్లా బీజేపీ కార్యాలయంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన సంఘ్ వ్యవస్థాపకులు దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు ఏకాత్మత మానవవాదం ప్రవచించి పేదల పక్షాన నిలబడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎల్ ఎన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ ,కోశాధికారి విరలేష్, సంగీత , చిరంజీవి తో పాటు తదితరులు ఉన్నారు.



# మచ్చర్ల స్టేజీ వద్ద 187 కిలోల గంజాయి పట్టివేత

- రెండు కార్లు సీజ్.. నలుగురిపై కేసు నమోదు
- పట్టుకున్న సరుకు విలువ రూ.46.76లక్షలు
- వరాలు వెల్లడించిన మానుకోట డీఎస్పీ తిరుపతి రావు

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని మచ్చర్ల వద్ద రెండు కార్లలో తరలిస్తున్న 187 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకు న్నట్లు మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు తెలిపారు. కార్లు సీజ్ చేసి నలుగురిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. గూడూరు పోలీస్ స్టేషన్లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు. స్థానిక పోలీసులకు ఎండు గంజాయి గూడూరు మీదుగా హైదరాబాద్కు తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో నర్సంపేట- మహబూబాబాద్ 365 జాతీయ రహదారి మచ్చర్ల స్టేజీవద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. అటువైపుగా వస్తున్న రెండు కార్లను ఆపి తనిఖీ చేయగా, అందులో 187 కిలోల ఎండు గం జాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన మల్కనగిరి జిల్లా కలిమెల మండలం పులిమేటలకు చెందిన మండల నరేష్, ఇదే జిల్లాకు చెందిన బాపన్, చత్తీస్ ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా కుమ్మరాస్కు చెందిన రాహుల్ మజుందార్, ఇదే రాష్ట్రానికి చెందిన రాయ్పూర్ జిల్లా ఖేదురంకు చెందిన హరీష్ యాదవ్ ముఠాగా ఏర్పడి గంజాయిని తరలిస్తున్నారని తెలిపారు. ఒడిస్సా నుంచి భద్రాచలం, ఇల్లందు, మీదుగా మహబూబాబాద్, గూడూరు నుంచి హైదరాబాద్కు తరలిస్తున్న క్రమంలో పక్కాసమాచారం మేరకు గూడూరు పోలీసులు మచ్చర్ల స్టేజీ వద్ద వాహనాల తనిఖీలో పట్టుకున్నట్లు చె ప్పారు. సుమారు గంజాయి విలువ రూ.46,76,000 ఉంటుందని తెలిపారు. గంజాయి తరలిస్తున్న వారిలో మండల నరేష్, రాహుల్ మజుందార్, హరీష్ యాదవ్ను అదుపులోకి తీసుకోగా- బాపన్ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు వివరించారు. వారి వద్ద నుంచి మూడు సెల్ఫోన్ల ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి పెద్దమొ త్తంలో గంజాయిని పట్టుకున్న గూడూరు సీఐ కోట బాబురావు. ఎస్సై గిరిధర్రెడ్డి, సిబ్బంది బిచ్యానాయక్, కుమారస్వామి, రాజేష్ ప్రణీత్, అమ్మలను డీఎస్పీ తిరుపతిరావు అభినందించారు. నార్కోటిక్ డీఎస్పీ సైదులు, సీఐలు సురేష్, రవీందర్ పాల్గొన్నారు.

# నేను రాను బిడ్డో..సర్కార్ దవాఖానకు

**(ఆరెల్లి శ్రీనివాస్) చొప్పదండి,సెప్టెంబర్25 (నవభూమి):** నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానకు.. ఈ పాట మూడు నాలుగు దశాబ్దాల క్రితం సినిమాలో వచ్చిన పాట. అప్పటి సర్కార్ దవాఖానాల పరిస్థితిని కళ్ళకు కట్టినట్లు వివరిస్తూ సినీగే రచయిత రచించిన పాట. అయితే ఇన్ని దశాబ్దాలు గడిచిన ప్రభుత్వ హాస్పిటల్ల పరిస్థితి అదే విధంగా ఉండడం శోచనీయం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, ప్రభుత్వ హాస్పిటల్ లకు వెల్లె రోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి, బాధ్యతరాహిత్యం, మందుల కొరత, వైద్య పరికరాలు కొరత, సమస్యలు అలాగే కొనసాగుతున్నాయి. ఎన్ని ప్రభుత్వాలు మారిన సర్కార్ దవాఖానాల సిబ్బంది వైఖరి మాత్రం మారడం లేదు. వైద్యులు, సిబ్బంది రోగుల పట్ల వ్యవహరించే ప్రవర్తన దారుణంగా ఉంటుంది. టెస్టుల్లో నిర్లక్ష్యం, ట్రీట్మెంట్ లో అలసత్వం, చాలీచాలని మందులు ఇవే నేటి పల్లె దవాఖానా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిస్థితి. డాక్టరు రోగికి రాసిన ప్రెస్క్రిప్షన్లో ఉన్న మందులు అన్ని దొరకవు. మిగతావి బయట తెచ్చుకోమంటారు. లేదా కరీంనగర్ వెళ్ళమంటారు. కరీంనగర్ ఆస్పత్రికి వెళితే అక్కడ అన్ని దొరకవు. మంచి ట్రీట్మెంట్ కావాలంటే హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి వెళ్ళమంటారు. అక్కడ నిర్లక్ష్యమే. పల్లె దవాఖానాల నుండి ఉస్మానియా ఆసుపత్రి వరకు అదే నిర్లక్ష్య వైఖరి, బాధ్యతారాహిత్యం, నిధులలేమి, మందుల కొరత ప్రధాన సమస్యలుగా ఉంటున్నాయి. లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో మెడికల్ విద్య పూర్తి చేసి లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్న డాక్టర్లు, సిబ్బందికి ప్రజల పట్ల ఎందుకు అంత నిర్లక్ష్య భావమో అర్థం కాదు. కేవలం బిపి, షుగర్లకు మాత్రమే టాబ్లెట్లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. అవి కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండవు. ఇక డెంటల్ కు సంబంధించిన ఆరోగ్య సమస్యలు వస్తే ఇక్కడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే కాదు కరీంనగర్ ప్రధాన



ఆసుపత్రిలో కూడా సౌకర్యాలు లేవు. హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి వెళ్లాలంటారు సిబ్బంది. అంత దూరం వెళ్లలేక ప్రైవేట్ డాక్టర్లను ఆశ్రయిస్తారు రోగులు. ఇదీ పరిస్థితి. ప్రైవేటు డాక్టర్లను ఆశ్రయిస్తే టెస్టుల పేరిట, మందుల పేరిట, ట్రీట్మెంట్ పేరిట లక్షల రూపాయల బిల్లులు వేస్తూ ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఆస్తులు అమ్ముకొని ట్రీట్మెంట్ చేసుకోవాల్సిన పరిస్థితి. ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత కల్పించి తగినన్ని నిధులు కేటాయించి వైద్య రంగాన్ని ప్రక్షాళన చేయాలని పలువురు కోరుతున్నారు.

## ఎట్టకేలకు మండలాలకు ఎంఇఓల నియామకం

# కౌడిపల్లి ఎంఇఓగా ఎల్ బాలరాజ్

**కౌడిపల్లి (నవభూమి):-** పాఠశాలల పనితీరు మెరుగు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మండల విద్యాధికారులు లేక గాడి తప్పిన పాఠశాలలపై ఆజమాయిషీ పెంచేందుకు జిల్లాలోని అన్ని మండలాలకు పూర్తి అదనపు బాధ్యతలు కలిగిన మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులను నియమిస్తూ పాఠశాల విద్య డైరెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ఇదివరకే మండల విద్యాధికారులుగా కొనసాగుతున్న వారిని ఎంఈవోలు (ఎఫ్ఏసీ)గా యథాతథంగా కొనసాగిస్తూ ఎంఈవోలు లేని మండలాలకు మండల నోడల్ అధికారులను నియమించారు. మండలాల్లో సీనియర్ జీహెచ్ఎంలను మండల నోడల్ అధికారులుగా నియమించారు.ఈ నియామకాలలో భాగంగా కౌడిపల్లి మండల ప్రస్తుత నోడల్ అధికారి అయిన ఎల్.బాలరాజు మండల విద్యాధికారి గా %ఖీూజ% బాధ్యతలను అప్పగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఈ విషయమై నూతన ఎంఈఓ మాట్లాడుతూ మండలంలోని పాఠశాలల బలోపేతానికి తాను పూర్తి స్థాయిలో దృష్టి పెడతానని అన్నారు.ఉపాధ్యాయులు అందరూ గొప్పవారని అపారమైన సామర్థ్యాలు ఉన్నవారిని వారిని ప్రోత్సహిస్తూ ,అవసరమైన సూచనలు చేస్తూ ప్రగతి సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.జిల్లాలో కౌడిపల్లి మండలం ఫలితాల సాధనలో మెరుగ్గా ఉండేలా అందరి సహకారంతో ముందుకు వెళ్తామని



తెలియజేసారు. విద్యావ్యవస్థ పటిష్టం కోసం ,ఉపాధ్యాయులకు ఎదురైన సమస్యలను కలిసికట్టుగా పరిష్కరిస్తానని ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ,విద్యార్థులను ప్రోత్సహిస్తూ ,మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రభు రెడ్డి, శ్రీనివాసరావు, యశ్వధర్ రెడ్డి ఎం.ఆర్.సి సిబ్బంది ఆంజనేయులు, నరేష్, అంజయ్య, మొగులయ్య, సంజీవులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా విద్యుత్ క్వార్టర్లు



**చొప్పదండి, సెప్టెంబర్ 25 (నవభూమి):** చొప్పదండి మండల కేంద్రంలోని విద్యుత్ క్వార్టర్లు నిరుపయోగంగా ఉండడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయల వ్యయంతో విద్యుత్ సిబ్బంది ఉండడానికి క్వార్టర్లు నిర్మించారు. అయితే అందులో నివసించడానికి సిబ్బంది ఇష్టపడడం లేదు. చొప్పదండి, కరీంనగర్ లో ఉంటూ రోజు విధులకు హాజరవుతున్నారు. నిరుపయోగంగా పడి ఉండడంతో క్రమేపి శిథిలావస్థకు చేరుకుంటున్నాయి.

**లారీ అసోసియేషన్ కు ఇవ్వండి**

తాము లారీ అసోసియేషన్ కార్యాలయానికి ఈ క్వార్టర్లు ఉపయోగించుకుంటామని తమకు అవకాశం ఇవ్వాలని చొప్పదండి మండల లారీ అసోసియేషన్ నాయకుడు మేడి మల్లేశం కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతి పత్రం సమర్పించనున్నట్లు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ 2లక్షల చెక్కు పంపిణీ చేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**కౌడిపల్లి (నవభూమి):-** కౌడిపల్లి మండలం జాజితాండ గ్రామపంచాయతీ కి చెందిన మాలోత్ అంబుర్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించినందున బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం యొక్క ఇన్సూరెన్స్ రెండు లక్షలు చెక్కు ను నర్సాపూర్ శాసన సభ్యురాలు శ్రీమతి సునీత లక్ష్మారెడ్డి గోమారంలోని వారి స్వగృహంలో మృతుడి భార్య మాలోత్ శాంతి కి అందజేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు రాజ్ పెట్ మాజీ ఉప సర్పంచ్ పాషా, వీరితోపాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మంజూరైన కళ్యాణ లక్ష్మి, చెక్కులు ఇవ్వాలని తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేసిన బంగారు కృష్ణ

**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** సంగారెడ్డి పట్టణ, మండల పరిధిలో మంజూరైనా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు లబ్ధి దారులకు ఇవ్వాలని కోరుతూ జన జాగృతి సేన ఆధ్వర్యంలో బుధవారం సంగారెడ్డి తహసీల్దార్ దేవదాస్ కు వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా బంగారు కృష్ణ మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి చెక్కులు మంజూరై నెలలు గడుస్తున్నా లబ్ధి దారులకు ఇవ్వకపోవడం వల్ల 180 మంది లబ్దిదారులు ప్రతి రోజు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగి విసిగిపోతున్నారు అన్నారు .కొందరు రాజకీయ పలుకుబడి ఉన్నా వారికి చెక్కులు ఇస్తున్నారు కానీ పేదలకు ఇవ్వడం లేదు అన్నారు. ప్రభుత్వం వెంటనే దృష్టి పెట్టి పేదలకు చెక్కులు పంపిణి చేసి న్యాయం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల సాయి కుమార్, అబ్దుల్ ఖలీం, పాల్గొన్నారు



## తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీ రాములు పేరే కొనసాగాలి

- సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన కాటారం మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు





**కాటారం,సెప్టెంబర్ 25 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలిగించి సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టినందుకు తెలంగాణ ప్రభుత్వం యొక్క వైఖరిని ఖండిస్తూ నిరసన తెలుపుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును యధావిధిగా కొనసాగించాలని కోరుతూ బుదవారం రోజున కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ కు కాటారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పవిత్రం శ్రీనివాస్,కాటారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్,మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి మద్ది కమల మనోహర్,మండల ఆర్యవైశ్య సంఘం కోశాధికారి కముటాల రవీందర్,మండల అవోపా అధ్యక్షులు మద్ది లక్ష్మి నరసింహమూర్తి, కాటారం కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు కలికోట శ్రీనివాస్,జిల్లా యువజన సంఘం వర్కింగ్ కమిటీ అధ్యక్షులు దారం నగేష్ కుమార్, ఆనంద ధర్మశాస్త్ర ఆలయ చైర్మన్ బచ్చు ప్రకాష్,అల్లాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ ఉద్యోగం అంటేనే ప్రజా సేవ

- మనం బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి
- రియల్ ఎస్టేట్ మాఫియా,భూ కబ్జా దారులపై కఠిన చర్యలు చేపట్టాలి
- మల్టీ జోన్ 1 ఐ.జి.పి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి



**మెదక్ ప్రతినిధి నవభూమి-** పోలీస్ ఉద్యోగం అంటేనే ప్రజలకు సేవచేయడమే అని జిల్లా పోలీస్ సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటు లో ఉండాలనిసూచించారు. నేర విచారణలో జాప్యం జరగకుండా బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా బాధ్యతగా పనిచేయాలని ఆదేశాలు జారీచేశారు. బుధవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయాన్ని మల్టీ జోన్ 1 ఐ.జి.పి శ్రీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి సందర్శించగా మల్టీ జోన్ 1 ఐ.జి.పి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఎస్.పి. ఉదయ్ కుమార్ రెడ్డి పూల మొక్కతో సాదర స్వాగతం పలికినారు. అనంతరం పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో పోలీసుల గౌరవవందనంస్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూజిల్లా పోలీస్ సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని నేర విచారణలో జాప్యం జరగకుండా బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా బాధ్యతగా పనిచేయాలని సూచించారు. సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే జిల్లాలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మెదక్ జిల్లా హైదరాబాద్ నగరానికి సమీపంగా ఉన్నందున గుర్తు తెలియని మృతదేహాలను ఇక్కడ పడవేసే అవకాశం ఉన్నందున జాతీయ రహదారుల వెంట మరియు నర్సాపూర్ అటవీ ప్రాంత రావదారుల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అన్నారు. సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించే అవకాశం ఏర్పడుతుందన్నరు.జిల్లాలో కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా అన్ని గ్రామాలలో,పట్టణాల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేసే విధంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కృషి చేయాలని. సీసీ కెమెరాల ద్వారా ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని, మరియు ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపినారు. నేరాలను అదుపు చేయడం, అసాంఘిక కార్యకలాపాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించి పట్టుకోవడంలో సిసి కెమెరాలు ఎంతో ఉపయోగప డతాయన్నారు. ఎన్నో దొంగతనాలు, హత్యలు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సిసి కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకొని కేసులు చేధించడం జరిగిందని అన్నారు. ఇంటి స్థలం కానీ వ్యవసాయ స్థలం కొనుక్కోవాలనుకునే సామాన్యుల అమాయకత్వమే వ్యాపారస్తుల ఆదాయవనరుగా మారుతోందని ఎవరైనా ఇంటి స్థలం కానీ వ్యవసాయ స్థలం కొనుక్కోవాలనుకునే ప్రజలు తగు జాగ్రత్తలు, స్థలానికి సంబందించిన సరియైన దృవ పత్రాలు ఉన్నాయా లేవా అని సారి చూసుకోవాలని అట్టి స్థలం సరియైన దేనా లేక రియల్ ఎస్టేట్ చేసే మోసగాళ్ల పనా అని ఒకటికి రెండు సార్లు తనిఖీ చేసుకోవాలని డబ్బులు ఎవరికి ఊరికే రావని తాము ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బులను తమ పిల్లల భవిష్యత్తు కోసం స్థిరాస్తుల పై పెట్టుబడిగా పెడతారని అలాంటి వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొందరు రియల్ ఎస్టేట్ పేరిట మోసాలకు పాల్పడుతున్నారని పేద మధ్యతరగతి వర్గాలు కొనుగోలు చేసి ఇబ్బందుల పాలు అవుతున్నారని మరియు ఆర్థికంగా నష్టపోతున్నారని ప్రజలను మోసం చేస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియాపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు. ఈ సమావేశం లో జిల్లా ఎస్.పి ఉదయ్ కుమార్ రెడ్డి , జిల్లా అదనపు ఎస్.పిఅడ్మిన్.ఎస్.మహేందర్ ,మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్ , తూప్రాన్ డిఎస్పీ వెంకట రెడ్డి , సిఐలు ఎస్.ఐలు పాల్గొన్నారు.



# సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం





**చొప్పదండి, సెప్టెంబర్ 25 (నవభూమి):** చొప్పదండి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఐ అనూష విద్యార్థులకు సైబర్ క్రైమ్ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులలో నేరాలు ఏవిధంగా చేస్తున్నారో విద్యార్థులకు తెలియజేశారు. డ్రగ్స్ వినియోగం వల్ల జరిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శరత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

**పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత-** చొప్పదండి కి చెందిన కృష్ణయ్య అనే వ్యక్తి 16 వేల రూపాయల విలువ చేసే తన సాంసంగ్ ఫోన్ ను పది రోజుల క్రితం పోగొట్టుకున్నాడు. సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా ఫోన్ ట్రేస్ చేసి బాధితునికి అప్పగించామని ఎస్సై అనూష తెలిపారు.

# స్పీకర్ ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుద్ధారం బుచ్చిరెడ్డి





**వికారాబాద్ సెప్టెంబర్ 25 నవభూమి జిల్లా ప్రతినిధి-** స్పీకర్ ప్రసాద్ కుమార్ గారి పై బిఆర్ఎస్ నాయకులు ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నానని మండల కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుద్ధారం బుచ్చిరెడ్డి అన్నారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్. దిగజారి విమర్శలు చేస్తే ప్రజలు హర్షించరని మన హోదా స్థాయి తెలుసుకొని మాట్లాడాలని ఆయన హితువు పలికారు. స్పీకర్ స్థాయిలో ఉన్నప్పటికీ గడ్డం ప్రసాద్ కుమార్ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలను తీసుకురావడానికి కృషి చేస్తున్న వారిపై ఈ స్థాయిలో విమర్శలు చేయడం తగదని అన్నారు. ఇప్పుడు ఎన్నికలు లేవని ప్రాంత అభివృద్ధికి ప్రతిపక్ష పార్టీలు సహకరించాలని ఆయన సూచించారు

# మానవత్వం చాటిన జీవజల ట్రస్ట్ సభ్యులు

**బూర్గంపాడు సెప్టెంబర్ 25 నవభూమి:** బూర్గంపాడు మండల పరిధిలో ఈరోజు కృష్ణ సాగర్ పంచాయతీ బత్తుల నగర్ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరీల్లు పూర్తిగా దగ్ధమైన కుటుంబానికి జీవజల ట్రస్ట్ సభ్యులు రైస్, నిత్యవసర సరుకులు కుటుంబానికి అందించడం జరిగింది. కుటుంబ పరిస్థితులను తెలుసుకొని వారిని ప్రమార్శించి మనూతనంగా కట్టుకొనే ఇల్లుకు సిమెంటు సహాయం చేస్తామని వారికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవభూమి విలేకరి సెనగ మల్లేష్, ధనసరి శ్రీను, పోడియం వేణు, పోడియం సత్యం, కోడిమె వెంకటేశ్వర్లు, గుజ్జు గోపాలకృష్ణ, మండల ఆదివాసీ నాయకులు మెండి భాస్కర్, ఆదివాసీ రాష్ట్ర నాయకులు పోడియం నరేందర్, చరప రాజరత్నం పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు

# జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- రెవెన్యూ అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** రానున్న రెండు రోజులు జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం సాయంత్రం జిల్లాలోని రెవెన్యూ, మున్సిపల్ పంచాయతీ రాజ్ అధికారులు ఎంపీడీవోలతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాల కారణంగా ఆకస్మికంగా వార్త వరద వచ్చే అవకాశం ఉన్న వాగులు కాలువల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు ముఖ్యంగా నారాయణఖేడ్ , జహీరాబాద్, ఝూరాసంఘం, రాయికోడ్



ప్రాంతాలలో వాగులు వరదలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా మండలాల తహసిల్దారులు అప్రమత్తంగా ఉండాలని,మీ గ్రామాలలో వర్షాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. చెరువులు కుంటలు నిండి అలుగులు పారే అవకాశం ఉన్నందున నూతన ప్రాంతాల ప్రజలు అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్డిఓ లు తాసిల్దారులు మున్సిపల్ అధికారులు ఎంపీడీవోలు వర్షా లు తగ్గుముఖం పట్టే వరకు అప్రమత్తతో ఉండాలని సూచించారు

# కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సన్నాహక సమావేశం

- వచ్చే నెల 25 నుండి ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి
- జిల్లా అధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** వచ్చే నెల 25 నుండి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. బుధవారం ఖరీఫ్ 2024 -25 సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ మార్కెటింగ్ శాఖ, పోలీస్ శాఖ రవాణా శాఖ, అధికారులతో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో జిల్లాలో వరి సాగు 1,49,370 ఎకరాలలో వరి పంట సాగు చేసారని, 37342.50 టన్నులు దిగుబడి వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసినట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో పండిన వరి ధాన్యం కొనుగోలు కోసం ఈనెల 25 నుండి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలన్నారు. క్రాఫ్ బుకింగ్ వివరాలు వ్యవసాయ శాఖ అందించాలన్నారు. రైతులు తూర్పారబట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సూపర్ ఫైన్ రకానికి క్వింటాలుకు రూ .2320 రూపాయలు కామన్ వెరైటీ ధాన్యానికి రూ.2300 రూపాయలు సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ 500 అదనంగా



చెల్లించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలను తేమశాతం కొలిచే యంత్రాలు ధాన్యం తూర్పారాబట్టే యంత్రాలు తార్పాలియన్ కాగితాలు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన మౌలిక వస్తువులు కల్పనపై అధికారులు దృష్టి సారించాలన్నారు. రైతులకు నష్టం వాటిల్లకుండా అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని అధికారులకు సూచించారు ధాన్యం సేకరణ ముగిసే వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో లారీలను సమకూర్చాలని రవాణా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు ధాన్యం ఎగుమతులు దిగుమతులు వెంట వెంటనే జరిగేలా అవసరమైన సంఖ్యలో మిల్లర్లు తోపాటు కొనుగోలు కేంద్రాల్లో కూడా హమాలీల కొరత లేకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యం నిలువ చేసేందుకు సరిపడా గోదాములను ఇతర ప్రదేశాలను గుర్తించాలని అధికారులకు సూచించారు అకాల వర్షాలకు దాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్ లు అందుబాటులో ఉంచాలన్నారు. నిర్ణీత తేమ శాతం ఉన్న ధాన్యం తూర్పారబట్టి రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ధాన్యం సేకరణలో ఉత్పన్నమయ్యే సమస్యలను అధికారులు వెంట వెంటనే పరిష్కరించాలన్నారు కొనుగోలు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వెంటనే మిరులకు తరలించేలా చూడాలన్నారు జిల్లా యంత్రాంగం తరపున రైతులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు మిల్లర్లు సమన్వయంతో పని చేస్తూ రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ సజవుగా సాగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డి ఎం సివిల్ సప్లై కొండలరావు, డి.ఎస్.పి సత్తయ్య, రవాణా శాఖ అధికారులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, తూనికలు కొలతల అధికారులు శాఖల అధికారులు పాల్గొన్నారు..

# డ్రగ్స్ సమాజానికి పట్టిన చీడపురుగు

**రామకృష్ణాపూర్ 25 సెప్టెంబర్ నవభూమి-** డ్రగ్స్ సమాజానికి పట్టిన చీడ పురుగు వంటిదని,డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రభుత్వాలు, పోలీస్ శాఖ, యువత, స్వచ్ఛంద సంస్థలు, అన్ని వర్గాలు కృషి చేయాలని న్యాయవాది, తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు రాజలింగు మోతె అన్నారు.బుధవారం డ్రగ్స్ మీ భవిష్యత్తును చంపేస్తుందని తెలిపే గోడ పోస్టర్లను పట్టణంలోని ప్రధాన కూడల్లో అంటించారు.అనంతరం వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. చదువుకునే వయసులో యువత చెడు వ్యసనాల బారిన పడి వారి జీవితాలను నాశనం చేసు కుంటున్నారని అన్నారు. మత్తు పదార్థాలు ఆరోగ్యాలను నిర్వీర్యం చేస్తూ ఎంతో మంది జీవితాలు మధ్యంతరంగా



ఆగిపోతున్నాయన్నారు. ప్రభుత్వం నిషేధించిన కొన్ని రకాల మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో యువత పాత్ర ముఖ్యభూమిక పోషించాలన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనకు నిరంతరం ప్రచారం చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకట స్వామి పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు పేరు తొలగింపు అనుచితం



**చొప్పదండి,సెప్టెంబర్25(నవభూమి):** తెలుగు విశ్వవిద్యాలయంకు అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు ను తొలగించాలనే నిర్ణయం పట్ల చొప్పదండి మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య నిరసన వ్యక్తం చేసింది. ఈమేరకు సమాఖ్య ఆధ్వర్యంలో సంఘం నాయకులు బుధవారం తహశీల్దార్ నవీన్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు మీడియా తో మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు పేరు ను మార్చి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం గా మారుస్తూ తీర్మానం చేయడం సరైన నిర్ణయం కాదన్నారు. పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో, రాష్ట్రానికి చెందినవారు కాదని గుర్తించాలన్నారు. ఆయన దేశంలో గర్వించదగ్గ నాయకుడు అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని గాంధీజీ ప్రశంసలు అందుకున్నారని తెలిపారు. అంతే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కొరకు 58 రోజులు నిరాహార దీక్ష చేసి అమరుడు అయ్యాడు. అలాంటి మహానాయకుడు పొట్టి శ్రీరాములు జ్ఞాపకార్థం తెలుగు విశ్వవిద్యాలయానికి ఆ పేరు పెట్టారు, కానీ ఇప్పుడు మార్చడం సరికాదన్నారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిత్ దీన్ దయాళ్ జయంతి



**రామకృష్ణాపూర్ 25 సెప్టెంబర్ నవభూమి:** పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఆ పార్టీ పూర్వ వ్యవస్థాపకులు,అధ్యక్షులు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 108వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం అవినీతి లేని సమాజం కోసం ఆయన ఎనలేని కృషిచేసారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వేముల అశోక్,బిజెపి రాష్ట్ర నాయకులు ఆర్మూల్ల పోశం, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కట్ట ఈశ్వర చారి, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు వైద్య శ్రీనివాస్, బిజెపి పట్టణ కార్యదర్శి జిడి ప్రభాకర్, బిజెపి ప్రధాన నాయకులు మోత్కూరు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం: కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**కొత్తగూడెం సెప్టెంబర్ 25 నవభూమి ప్రతినిధి:** ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పరిశుభ్రతకు నిత్యం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పాల్వంచ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్యశిబిరాన్ని జిల్లా కలెక్టర్ డీఎంహెచ్ ఓ భాస్కర్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పరిశుభ్రతపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని కార్మికులకు సూచించారు. కార్మికులంతా వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించుకొని అవసరమైన చికిత్సలు చేయించుకోవాలన్నారు. నిత్యం పారిశుధ్య చర్యల్లో నిమగ్నమయ్యే కార్మికులు ఆరోగ్య సమస్యల విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. ప్రజా సేవలో పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తిస్తుందని వారికి పలు సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రాధాన్యతను ఇవ్వనుందని చెప్పారు.

## ధరణి పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- మునిపల్లి లో కలెక్టర్ ఆకస్మిక పర్యటన
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ
- గురుకుల పాఠశాల, తహసిల్దార్ కార్యాలయం, మోడల్ స్కూల్, కళాశాల, బుదేరా డిగ్రీ కళాశాల
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్







**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** ధరణి పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం మునిపల్లి మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండలంలోని టీ.ఎస్. డబ్ల్యూ . ఆర్ ఎస్ రెసిడెన్షియల్ పాఠశాలను, మోడల్ స్కూల్ కళాశాలను,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయంలో రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ధరణి పెండింగ్ ఫైల్ లను వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ ల వద్ద ధరణి అప్లికేషన్లు పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా ఉన్నతాధికారులకు ధరణి సమస్యల పరిష్కారం కోసం అవసరమైన అన్ని ఫైల్స్ ను పంపాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో రికార్డుల గదిని పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఆసుపత్రిలో రోగుల పొందుతున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన జాగ్రత్త చర్యలు చేపట్టాలని ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమయపాలన పాటించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మోడల్ స్కూల్ ను కళాశాలను కలెక్టర్ పరిశీలించారు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోనట్లు తెలిపారు.విద్యార్థులకు మోడల్ పాఠశాల కళాశాలలో నాణ్యమైన బోధన అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరంలోని టీ.ఎస్. డబ్ల్యూ . ఆర్.ఎస్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ తనిఖీ నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు విద్యార్థుల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. కలెక్టర్ తనిఖీ కి వెళ్లిన సమయంలో అక్కడ విద్యార్థులు మధ్యాహ్న భోజనానికి సిద్ధం కావడంతో మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఇస్తున్నారా? లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించెందుకు ఆ విద్యార్థులతో కలిసి, వారితో ముచ్చటిస్తూ భోజనం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థులను వారి అభివృద్ధికి తగ్గట్లు చదువుతోపాటు క్రీడల్లో కూడా మేలుకువలు నేర్పాలని భవిష్యత్తుపై విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో కిచెన్ రూము,డైనింగ్ హాల్ లను పరిశీలించారు. గురుకుల పాఠశాలలో శానిటేషన్ కు ప్రాధాన్యత ఇవ్వాలని, పచ్చదనం పెంపొందించాలని సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆశ, వైద్య అధికారులు, పంచాయత్ రాజ్ అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమం

- చిన్నారులు ఆరోగ్యంగా ఎదగాలి,ఎత్తుకు తగ్గట్టుగా బరువు ఉండాలి.
- ఐసీడీఎస్ సూపర్వైజర్ వీణ,డాక్టర్ వందన





**కాటారం,సెప్టెంబర్ 25 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలం దన్వాడ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం లో బుధవారం రోజున పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.గర్భిణీ సమయం నుంచి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల మంచి ఆరోగ్యమైన పిల్లలకు జన్మనిస్తారని అలాగే గర్భిణీలు,బాలింతలు,చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్వైజర్ వీణ,డాక్టర్ వందన లు సూచించారు.పోషణ మాసం కార్య క్రమంలో భాగంగా బుధవారం మండలంలోని ధన్వాడ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో వివిచ్ఎస్ఎన్డీ నిర్వహించారు.ఈసంందర్భంగా చిన్నారులకు ఎత్తు, బరువు పరీక్షించారు.బరువు తక్కువగా ఉన్న పిల్లలను,సామ్,మామ్ పిల్లలను గుర్తించారు.పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం తిని పించాలని దానివల్ల ఎత్తుకు తగిన విధంగా బరువుతో ఆరోగ్యంగా ఉంటారని అవగాహన కల్పించారు.అనంతరం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు.గర్భిణీలు, బాలింతలు, పిల్లలు,కిషోరబాలికలు ర్యాలీ నిర్వహించారు.కూరగాయలు, ఆకుకూరలు,చిరు ధాన్యాలు రోజువారీ ఆహారంలో తప్పకుండా తీసుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్య క్రమంలో సూపర్వైజర్ వీణ,డాక్టర్ వందన, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి,అంగన్వాడీ టీచర్లు కారెంగుళ శ్రీలత,తిత్తుల రజిత,ఏఎన్ఎం రజిత,ఆశా సంధ్య, తల్లులు, గర్భిణీలు,కిషోర బాలికలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా గణనాధుల నిమజ్జనం

## గణపతి లడ్డును దక్కించుకున్న ముస్లిం సోదరులు

## కుల మతాలకు అతీతంగా గణపయ్య లడ్డును దక్కించుకున్న షేక్ మబ్బులు బ్రదర్స్

**కౌడిపల్లి (నవభూమి):-** మండల కేంద్రంలో గణపతి బొప్ప మోరియా జై బోలో గణపతి మహరాజ్ కి జై అంటూ మహిళలు నినాదాలు చేస్తూ కేరింతలతో నృత్యాలు చేస్తూ సోమవారం విఘ్నేశ్వరుని నిమజ్జనానికి తరలించారు వినాయక చవితిని పురస్కరించుకుని కొలువుదీరిన గణపయ్యకు గత 17 రోజుల నుంచి పూజా కార్యక్రమాలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి నిమజ్జనానికి అందంగా అలంకరించిన వాహనాలలో భారీగా తీసుకెళ్లి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు కౌడిపల్లి మార్కెట్ యార్డ్ లో నిర్వహించినటువంటి గణపయ్య మొదటి లడ్డు మబ్బులు బ్రదర్స్ 36,666. రెండవ లడ్డు పోలా జనార్ధన్ 7001 రూపాయలు తో లడ్డును వేలంపాటలో దక్కించుకున్నారు, మార్కెట్ యార్డ్ గణపయ్య కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం నిమజ్జనానికి తరలించారు ఈ కార్యక్రమంలో మహిళలు నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో మార్కెట్ గణపతి కమిటీ తోపాటు పలువురు వ్యాపారవేత్త లు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.















# ఎమ్మెల్యే ఫ్లెక్సీకి పాలాభిషేకం



**చొప్పదండి, సెప్టెంబర్ 25 (నవభూమి):** రామడుగు మండలం గోపాలరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బొమ్మరవేని తిరుమలతిరుపతి ముదిరాజ్‌కు అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ముదిరాజ్ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. చొప్పదండి ముదిరాజ్ సంఘం, జిల్లా ఉపాధ్యక్షులు నూనె శేఖర్, యూత్ అధ్యక్షులు చీకట్ల గంగరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ యూత్ సభ్యులు ,నాయకులు పాల్గొన్నారు

# మెదక్ మెడికల్ కళాశాలలో కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం

## 2వ రౌండ్ నేషనల్ పూల్ కౌన్సెలింగ్‌లో 4 గురు విద్యార్థుల ఎంపిక

## వైద్య కళాశాల ప్రిన్సిపల్ రవీంద్ర



**మెదక్ ప్రతినిధి నవభూమి** మెదక్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని వైద్య కళాశాల ప్రిన్సిపల్ రవీంద్ర తెలిపారు. బుధవారం మెదక్ వైద్య కళాశాల తరగతులకు సంబంధించి ప్రిన్సిపల్ రవీంద్ర మాట్లాడుతూ 2వ రౌండ్ నేషనల్ పూల్ కౌన్సెలింగ్‌లో 07 మంది విద్యార్థులకు గాను 4 మంది విద్యార్థులు ప్రభుత్వ మెడికల్ కళాశాల మెదక్‌లో , ఇద్దరు కేరళ నుండి, ఒకరు హర్యానా మరియు రాజస్థాన్ నుండి రావడం జరిగింది అన్నారు.కళాశాలకు కావలసిన అన్ని ఫ్యాకల్టీ లను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుందని తెలిపారు. నిరుపేదలకు వైద్యం అందించే దిశగా ఒక మెదక్ ప్రాంతంలో మెడికల్ కాలేజీని ప్రభుత్వం తరపున సంపూర్ణంగా వైద్య సేవలకు ఈ ప్రాంత వాసులు వినియోగించు కునేల అందుబాటులోకి తీసుకువమన్నారు

# బిజెపి సభ్యత్వ నమోదు ముఖ్య నాయకుల సమావేశం

**అశ్వాపురం సెప్టెంబర్ 25 నవభూమి:** భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం అశ్వాపురంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన నాటినుండి దేశం అనేక రంగాల్లో అభివృద్ధిని సాధిస్తూ ముందుకు వెళు తుందని వివరించారు ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకొని నరేంద్ర మోడీకి మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు జిల్లా అధ్యక్షులు కె.వి రంగా కిరణ్ మాట్లాడుతూ జాతీయ రాష్ట్ర కమిటీ ఇచ్చిన ఆదేశం మేరకు మండలంలోని ప్రతి కార్యకర్త నాయకులు మండల వ్యాప్తంగా అధిక సభ్యత్వాన్ని నమోదు చేయించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సభ్యత కమిటీ సహ ఇన్చార్జి రాజేష్, మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఐ కార్ మెంబెర్ ముస్కు శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య, జిల్లా సభ్యత కమిటీ కన్వీనర్ పోనిశెట్టి వెంకటేశ్వర్లు, పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు సురకంటి లింగారెడ్డి, మండల కార్యదర్శి కోలా భాస్కర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొల్లు లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# వికారాబాద్ పట్టణంలోని మా శారద ఆసుపత్రి నాలుగో వార్షికోత్సవానికి శుభాకాంక్షలు తెలిపిన భారతీయ జనతా పార్టీ నాయకులు



**వికారాబాద్ సెప్టెంబర్ 25 నవభూమి జిల్లా ప్రతినిధి-** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మా శారదా హాస్పిటల్ రాయితీతో కూడిన నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ రోజురోజుకు మరింత అభివృద్ధి చెందడం ఖాయమని భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ను మా శారద హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి తన ఆసుపత్రి నాలుగో వార్షికోత్సవానికి రావాలని ఆహ్వానం బుధవారం నగరంలోని ఆయన నివాసంలో కలిసి రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ ఘనంగా సన్మానించారు ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్ రాములు మోహన్ రెడ్డి అనిల్ తదితరులు పాల్గొన్నారు

# పరిసరాలు పరిశుభ్రంగా పాఠశాల ఆవరణలో స్వచ్ఛత పాటించాల్సిన బాధ్యత విద్యార్థులకి, ఎంపీడీవో విజయలక్ష్మి






**వికారాబాద్ సెప్టెంబర్ 25 నవభూమి జిల్లా ప్రతినిధి-** విద్యార్థులు ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంటూ పాఠశాల పరిసరాలలో పరిసరాల పరిశుభ్రత పాటించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఆధారపడి ఉందని మోమిన్ పేట ఎంపీడీవో విజయలక్ష్మి పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలోని మేక వనం పల్లి పాఠశాలను ఆమె సందర్శించారు ఈ సందర్భంగా విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత గూర్చి అవగాహన కల్పించారు పాఠశాల ఆవరణలో నీటి గుంటలు నుండి ములుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను పంచాయతీ కార్యదర్శులు ఆదేశించారు పాఠశాల పరిసరాల్లో ప్రతినిత్యం పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో డిపిఓ సంధ్యారాణి ఎంపీ ఓ యాదగిరి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుగుణ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# రామలక్ష్మణుల కుటుంబాన్ని పరామర్శించిన, మాజీ మంత్రి జలగం ప్రసాదరావు

**కొత్తగూడెం సెప్టెంబర్ 25 నవభూమి ప్రతినిధి:** బడుగు, బలహీన వర్గాల నాయకుడు, సింగరేణి కార్మిక నాయకుడు రామలక్ష్మణులు ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. బుధవారం ఆయన కుటుంబాన్ని మాజీ మంత్రి జలగం ప్రసాద రావు పరామర్శించి, గుడివాడ రామాలక్షమణులు చిత్రపటానికి నివాళులర్పించారు.

# కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షా కవచంపై అవగాహన



**కాటారం,సెప్టెంబర్ 25 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలం దన్వాడ గ్రామంలో బుధవారం రోజున ఎక్సైజ్ డిపార్ట్మెంట్,బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ల సమన్వయం తో కల్లు గీత కార్మికులకు ఉపయోగపడే కాతమయ్య రక్షా కవచం గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొంతమంది కల్లు గీత కార్మికులకు శిక్షణ కూడా ఇచ్చారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన 134 మంది కల్లు గీత కార్మికులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సంధర్భంగా కాటమయ్య రక్షా కవచం ఉపయోగం గురించి శిక్షణ పొందిన వారి నుండి గీత కార్మికులకు శిక్షణ,అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కాటారం ఎక్సైజ్ సబ్ ఇన్ స్పెక్టర్ బి.కిష్టయ్య,హెడ్ కానిస్టేబుల్ రామచందర్, కానిస్టేబుళ్లు వెంకటరాజు,కోటేశ్వర్, కాటమయ్య రక్షా కవచం ట్రైనర్ లు హెడ్ ట్రైనర్ జస్వంత్, తిరుపతి, అంజన్న,అశోక్,వెంకట్రాజం,కల్లు గీత కార్మికులు చీటూరి లింగం గౌడ్ (టిసిఎస్ దన్వాడ అధ్యక్షుడు),మార్కా రవీందర్,కారెంగుల వేంకట్రాజం తదితరులు పాల్గొన్నారు

# అధికారం కోల్పోయిన మానసిక వ్యధ గుర్రై మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఇష్టం వచ్చినట్లు ఆరోపణలను తీయడం సరికాదు

## మోమిన్ పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్

**మోమిన్‌పేట్-సెప్టెంబర్ 25 నవభూమి జిల్లా ప్రతినిధి-** గత శాతం సభ ఎన్నికల్లో ఘోరంగా పరాజయం పొంది ఓడిపోయిన బాధ లో మానసిక వ్యధ కు గుర్రై మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై లేనిపోని ఆరోపణలు చేయడం మానుకోవాలని మోమిన్ పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్ పేర్కొన్నారు బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బి ఆర్ఎస్ నాయకులను ఆయన హెచ్చరించారు ఐదు సంవత్సరాల పాటు వికారాబాద్ ప్రాంతానికి ఎమ్మెల్యేగా ఉండి ఏం సాధించావు చూపెట్టాలని ఆయన ప్రశ్నించారు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను పార్టీ సీనియర్ నాయకులను దూరం చేసి ధనవంతులకే పదవులు అమ్ముకుంటూ గడిపిన నీవు నీ స్థాయి ప్రసాద్ కుమార్ ను విమర్శించేది కాదని హెచ్చరించారు  బి ఆర్ఎస్ పార్టీ నాయకులు తమ ప్రవర్తన మానుకొని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి జిల్లా పార్టీ కార్యదర్శి..మణయ్య జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కోసిగి సురేందర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ సుభాష్ గౌడ్ టేకులపల్లి మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి ఎల్లారెడ్డి మహేందర్ గౌండ్ల సత్యనారాయణ గౌడ్ ఎజాజ్ పటేల్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ హేరాజ్ మహమ్మద్ అస్లం మొహమ్మద్ ఆసిఫ్ కావలి శ్రీనివాస్ ఆయా గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ సభ్యులు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు



# ప్రజలకు సత్వర సేవలు అందించడంలో రాష్ట్ర వ్యాప్తంగా మహబూబాబాద్ రూరల్ పోలీసులు స్టేషన్‌కు తొమ్మిదో స్థానం

## తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డి చేతులమిదిగా అవార్డు అందుకున్న మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ SHO దీపిక



**మహబూబాబాద్ జిల్లా  బ్యూరో నవభూమి-** ఏదైనా సమస్యలతో పోలీస్ స్టేషన్ లకు వచ్చిన బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యలను విని చట్టపరిధిలో పరిస్కారించడం, వారికి పోలీస్ ఎల్లప్పుడూ ఉంటుందని నమ్మకం కలిగేలా చేయడం వలన ప్రజల ఆన్లైన్ ఫీడ్ బ్యాక్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సత్వర సేవలు అందించడం లో 10 పోలీస్ స్టేషన్ లను ఎంపిక చేయగా మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ తొమ్మిదవ స్థానం స్థానం పొందడం జరిగింది. బుధవారం డీజీపీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డి  చేతులమీదుగా రూరల్ ఎస్.ఐ దీపిక  అవార్డు అందుకోవడం జరిగింది.సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బందిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్  అభినందనలు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# జూలురుపాడు పిహెచ్‌సిని అప్ గ్రేడ్ చేయాలని వినతి



**జూలురుపాడు, సెప్టెంబర్ 25 (నవభూమి)-** జూలురుపాడు పి హెచ్ సి ని అప్ గ్రేడ్ చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాస రావు (వాసు) రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ను బుధవారం గాంధీ భవన్ లో కలసి విజ్ఞప్తి చేశారు. నూతనంగా పి సి సి అధ్యక్షునిగా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు మంత్రి వర్గ సభ్యులు వారానికి రెండు పర్యాయాలు గాంధీ భవన్ లో కాంగ్రెస్ కేడర్ కు అందుబాటులో వుండాలని చేసిన సూచన మేరకు ప్రపధమంగా గాంధీ భవన్ కు విచ్చేసి కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలను కలుసుకొని సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దొండ పాటి వాసు మంత్రికి జూలురుపాడు మండల ఆరోగ్య కేంద్రాన్ని(పి హెచ్ సి) సామాజిక ఆరోగ్య కేంద్రం గా (సి హెచ్ సి) ఉన్నతీకరించాలని దాని ప్రాముఖ్యత ను మంత్రి కి వివరించారు.స్పందించిన మంత్రి పరిశీలిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.దొండ పాటి మాట్లాడుతూ రోగులకు తగిన నిష్పత్తిలో వైద్య సిబ్బందిని నియమించాలని తెలిపారు. మండల ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నతీకరణ అంశం అనేక సంవత్సరాలు గా ప్రభుత్వ పరిశీలనలో వున్నప్పటికీ చర్యలు గైకొనుటలో గత పాలక వర్గాలు నిర్లక్ష్యం వహించాయని అన్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించటమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమని అతి త్వరలో అప్ గ్రేడ్ సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**అశ్వాపురం సెప్టెంబర్ 25 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పిహెచ్ సి) జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు బుధవారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితులను తెలుసుకోవడం జరిగింది. గత ప్రభుత్వంలో ఉన్న సదుపాయాలకు ఇప్పుడు ఉన్న సదుపాయాలకు తేడాలను తెలుసుకొని తక్షణమే సామాన్య ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మందుల కొరతను సిబ్బంది కొరతను తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం హాస్పటల్లో వైద్యం చేయించుకుంటున్న రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసినారు. సిబ్బంది పనితీరు ముఖ్యంగా గ్రామాలలో విష జ్వరాలు ప్రబలుతున్న దృష్ట్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి సంకీర్తనని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, సూదిరెడ్డి గోపిరెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్, నాయకులు మేడవరపు సుధీర్, చుంచు రామ్మూర్తి, భూక్యా చందు లాల్, నక్కబోయిన పాపారావు, నేలపట్ల సత్యనారాయణ రెడ్డి, నజీర్ సోను, శివారపు డాక్టర్ బాబు, పాయం భద్రయ్య, యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, సంసోన్, భాస్కర్, సోమయ్య, రాజేష్, మురళి తదితరులు పాల్గొన్నారు

# జోనల్ స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన బేతంపూడి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

**టేకులపల్లి సెప్టెంబర్ 25 నవభూమి ప్రతినిధి :** రుద్రంపూరులో ఈ నెల 23, 24 తేదీలలో జరిగిన జోనల్ స్థాయి ఆటల పోటీలో మండలంలోని బేతంపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని ధారావత్ శ్రీజ  అండర్ 14 కేటగిరీలో జిల్లాస్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికైంది. అలాగే 9వ తరగతి విద్యార్థి బోడ సాయి కుమార్ 400 మీటర్ల పరుగు పందెంలో మొదటి బహుమతి, 600 మీటర్ల పరుగు పందెంలో 2వ బహుమతిని సాధించి, జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అదేవిధంగా మాలోత్ అక్షయ్ షాట్ పుట్ లో 3వ బహుమతి, బానోత్ జ్యోతిక 200మీటర్ల పరుగుపందెంలో 3వ బహుమతి పొందడం జరిగింది. ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ తారాసింగ్ గెలుపొందిన విద్యార్థులను, పాఠశాల పిఈటి నాగలక్ష్మిని అభినందిస్తూ, జిల్లా స్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు నాగేశ్వర్రావు, సరోజ్ కుమార్, సైదులు, గోపాల కృష్ణ, హైమావతి, ధనపూర్ణ పాల్గొని, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



